మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 01-10-2025 | సంపుటి : 14 | సంచిక :116 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 01-10-2025 | Volume :14 | Issue:116 | Pages:8 | Cost : 3 |


**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

**300 మంది మూడు రోజుల పాటు శ్రమించి రూపకల్పన**

**ఆడిపాడిన 1354 మంది మహిళలు**

**సరూర్‌నగర్ స్టేడియంలో మహా వేడుక**

**కార్యక్రమంలో పాల్గొన్న జూపల్లి, సీతక్క**

**మిస్ వరల్డ్, అందాల భామల సందడి**

**రికార్డు పత్రాలను మంత్రులకు అందజేసిన గిన్నిస్ ప్రతినిధి స్వప్నిల్**




**మన్సూరాబాద్/వనస్థలిపురం, సెప్టెంబర్ 30 (నమస్తే హైదరాబాద్)** హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో మెగా బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాను. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకల్లో రెండు గిన్నిస్ బుక్ రికార్డులను దక్కించుకుంది. ఈ భారీ బతుకమ్మను పేర్చేందుకు 10.7 టన్నుల వరకూ వివిధ రకాల పువ్వులను ఉపయోగించారు. అలాగే 300 మంది మహిళలు మూడు రోజుల పాటు శ్రమించి మెగా బతుకమ్మను రూపొందించారు. ఈ బతుకమ్మ ఎత్తు 63.11 అడుగులు ఉ ండగా.. 36 అడుగుల వెల్పులు ఉంది. ఈ అతి పెద్ద భారీ బతుకమ్మ 11 వరుసల్లో 9 రకాల పూలను పేర్చి తయారుచేశారు. సరూర్ నగర్‌లోని ఇండోర్ స్టేడియంలోని నిన్న(సోమవారం) సాయంత్రం 'మన బతుకమ్మ ' వేడుకల్లో భాగంగా.. తయారు చేసిన బతుకమ్మ స్థానికులను ఎంతగానో ఆకట్టుకుంది.

ఇక ఈ కార్యక్రమంలో 10వేల మంది మహిళలు పాల్గొన్నారు. ఈ మహా బతుకమ్మ చుట్టూ 1354 మంది మహిళలు వరుసలుగా చేరి బతుకమ్మ ఆడి, పాడారు. ఇంతటి అతిపెద్ద భారీ బతుకమ్మను పేర్చడం మామూలు విషయం కాదని, అలాగే ఇంతపెద్ద సంఖ్యంలో మహిళలు ఆడిపాడటం సామన్య విషయం కాదు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ అధికారులే ఆశ్చర్యపోయారు. దీంతో ఈ మెగా బతుకమ్మకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో చోటు కల్పించారు. ఈ వేడుకను గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ సంస్థ ప్రతినిధి స్వప్నిల్ విక్షించారు. గతంలో 36.08 అడుగల ఎత్తు బతుకమ్మ చుట్టూ 474 మంది చేరి అడారని, ఆ రికార్డును ఈ మహా బతుకమ్మ తిరగ రాసిందని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సాంస్కృతిక శాక మంత్రి జూపల్లి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు అతిథులుగా నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవల్‌పమెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రజాగాయకురాలు విమలక్క, సాంసృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల విశిష్ట పాల్గొన్నారు. అతిపెద్ద భారీ ఎత్తు బతుకమ్మ, భారీ సంఖ్యలో మహిళలు ఆడిన ఈ రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు సంబంధించి పత్రాలను గిన్నిస్ ప్రతినిధి స్వప్నిల్ మంత్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాగాయకురాలు విమలక్క, సినీగాయని గీత తమ గాత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ఈ వేడుకల్లో మిస్ వరల్డ్, థాయ్ అమ్మాయి ఓపెల్ సుచాట చువాంగ్శ్రీ, మిస్ అమెరికా, మిస్ ఏషియా, మిస్ యూరప్, మిస్ కరేబియన్, మిస్ అర్జెంటీనా పాల్గొని సందడి చేశారు.

## తిలక్ వర్మను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి.



**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే హైదరాబాద్)** ఆసియా కప్ ఫైనల్ లో పాకిస్తాన్ పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.. ఆసియా కప్ -2025 లో భారత జట్టును విజేతగా నిలపడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన యువ క్రికెటర్ తిలక్ వర్మను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. హైదరాబాద్ చేరుకున్న క్రికెటర్ తిలక్ వర్మ.. మంగళవారం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను, కోచ్ సలాం బయాష్‌ను ముఖ్యమంత్రి సత్కరించారు. తిలక్ వర్మ తన క్రికెట్ బ్యాట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహూకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనరెడ్డితో పాటు పలువురు ఉ న్నతాధి, కా ం ి ల ు పాల్గొన్నారు.అంతకుముందు ఆసియా కప్ విజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. పాకిస్తాన్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్ చివరి వరకు ఉత్కంఠ రేపిందన్నారు. టీమ్ ఇండియా ఈ అద్భుత విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ అంతర్జాతీయ క్రికెట్‌లో మన తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు, గౌరవం తీసుకొచ్చారని ప్రశంసించారు.

## వ్యూహం మార్చిన కమలదళం..!



**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే హైదరాబాద్)** హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై పోల్ కోసం అన్ని రాజకీయ పార్టీల కుస్తీ పడుతున్నాయి. కాషాయం పార్టీ సైతం కసరత్తు స్పీడప్ చేసింది. ఇప్పటికే కమిటీలు వేసి కాలనీల్లో బూత్ మీటింగ్స్ నడిపిస్తోంది. మానిటరింగ్ కమిటీతో పార్టీ చీఫ్ రాంచందర్ రావు ప్రత్యేక సమావేశం నిర్వహించి.. ప్రస్తుతం ప్రచార వ్యూహాలు, టికెట్ రేసులో ఉ న్నవారి పేర్లపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇంతకీ బీజేపీ లేటెస్ట్ జూబ్లీహిల్స్ రూట్ మ్యాప్ ఎంటో తెలుసుకుందాం.గ్రేటర్ హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక కోసం భారతీయ జనతా పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్, గరికపాటి మోహన్ రావు, చింతల రామచంద్రా రెడ్డి, గౌతంరావులతో బై పోల్ కి మానిటరింగ్ కమిటీ వేసింది అధిష్టానం. నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు పార్టీ తరుపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బూత్ లెవల్ కమిటీలను ఏర్పాటు చేసుకుని చాపకింద నీరులా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాషాయ దళం క్యాంపెయినింగ్ కొనసాగిస్తోంది. ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలు, ఇక ముందు అనుసరించాల్సిన వ్యూహాలపై మానిటరింగ్ కమిటీతో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావు అత్యవసర భేటి అయ్యారు. బూత్ లెవల్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో పాటు కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలతో మమేకమయ్యేలా కార్యక్రమ్నాల చేపట్టాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఓటర్ నాడీ తెలుసుకుని అందుకు తగ్గట్లు ప్రణాళికలు రచించుకుంటున్నారు. ముఖ్యంగా బీజేపీ తరపున అభ్యర్థి ఎవరన్నదానిపై పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. టికెట్ కావాలంటూ ఇప్పటి వరకు రాష్ట్ర నాయకత్వానికి వచ్చిన వినతులపైనా చర్చించినట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి తనకే మళ్లీ అవకాశం ఉ ంటుందన్న గట్టి ధీమాతో ఉన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా అన్ని కార్యక్రమాలు నియోజకవర్గంలో ఆయనే చూసుకుంటున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సపోర్ట్ తనకే ఉ

2 లో

## మరో కీలక పరిణామం



2 లో

## హామీలు నెరవేరిస్తే బాకీ పడినట్లా..
## బీఆర్‌ఎస్‌పై మహేష్ గౌడ్ ఫైర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే హైదరాబాద్)** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక లో తామే గెలుస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలో మంచి మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తారని జోస్యం చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నిక ల్లో 85 శాతం తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ



2 లో

## ఆదిత్య వింటేజ్ నిర్మాణాలపై ఎంపీ రఘునందన్ ఫైర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే హైదరాబాద్)** నర్సింగ్ పోలీస్ స్టేషన్ ఎదురుగా సర్వీస్ రోడ్డును మింగి ఆదిత్య వింటేజ్ భారీ భవనం నిర్మిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఫైర్ అయ్యారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... అడ్డగోలుగా ఆదిత్య వింటేజ్ నిర్మాణాలు చేపడుతున్నారని.. సర్వీస్ రోడ్డు లేకుండా నిర్మాణం చేస్తుంటే ఎలా అనుమతి వచ్చిందని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం జరుగుతోందన్నారు. ఎవరి

2 లో

# వ్యూహం మార్చిన కమలదళం..!

ంటుందని, టికెట్ పక్కా లంకలకే అన్న ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది.మరోవైపు జూబ్లీహిల్స్ బీజేపీ టికెట్ రేసులో లంకల దీపక్ రెడ్డి తర్వాత బలంగా వినిపిస్తున్న పేర్లు కీర్తి రెడ్డి, ఆకుల విజయ, వీరపనేని పద్మ. ఈ ముగ్గురు మహిళా కోటాలో తమకు అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారు. కీర్తిరెడ్డి గతంలోనూ జూబ్లీహిల్స్ టికెట్ ఆశించారు. కిషన్ రెడ్డి అనుచర వర్గం కావడం, ఆర్థికంగా బలంగా ఉండటం, మహిళా కేటగిరీ ఆమెకి కలిసి వస్తుందని అనుకుంటున్నారు. ఇప్పటికే ఆమె తన మనసులోని మాట రాష్ట్ర నాయకత్వం ముందు పెట్టినట్లు తెలుస్తోంది.

టికెట్ ఆశిస్తున్న మరో మహిళా నేత ఆకుల విజయ. రాష్ట్రంలో బీసీ చూట్టే రాజకీయం నడుస్తున్న వేళ జూబ్లీహిల్స్‌లో బీసీలకు అవకాశం ఇవ్వాలనే అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. ఆకుల విజయ బీసీ మహిళ. గతంలో మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పనిచేయడం, రాష్ట్ర నేతల్లో కొద్దిమంది మద్దతు ఉండటంతో టికెట్ ఇస్తారన్న ఆశలు పెట్టుకున్నారు. అధికార కాంగ్రెస్ బీసీని బరిలోకి దించాలని చూస్తోందని.. బీజేపీ నుంచి కూడా బీసీనైన తనకు సీటు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. మరో బీజేపీ మహిళా నేత వీరపనేని పద్మ కూడా టికెట్ ఇస్తే పోటీ చేస్తానంటూ రిక్వెస్ట్ పెట్టుకున్నారు.

మొత్తంగా ఓ వైపు జూబ్లీహిల్స్ లో గెలుపుకోసం వ్యూహాలు రచిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమలం పార్టీ.. గెలుపు గుర్రంగా ఎవరిని బరిలోకి దించుతుందన్న ఆసక్తి కంటిన్యూ అవుతోంది..!

# మరో కీలక పరిణామం

హైదరాబాద్, సెప్టెంబర్ 30 : కాళేశ్వరం ప్రాజెక్టు విచారణలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ చేయనున్నారు ఏసీబీ అధికారులు. ఈ ప్రాజెక్టు అక్రమాలపై దర్యాప్తు కోరుతూ లేఖ రాసింది తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ డిపార్ట్‌మెంట్. విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ పంపిన లేఖను తెలంగాణ సీఎస్‌కు పంపించారు ఏసీబీ డీజీ. తెలంగాణ ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే ఏసీబీ విచారణ ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకంగా వ్యవహరించిన ఈఎన్సీ, ఈఈ అధికారుల వద్ద భారీగా అక్రమ డబ్బును గుర్తించారు ఏసీబీ అధికారులు. ఏసీబీ విచారణ చేపడితే మరిన్ని ఆర్థిక అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు విజిలెన్స్ అధికారులు.

# హామీలు నెరవేరిస్తే బాకీ పడినట్లా..
## బీఆర్ఎస్‌పై మహేష్ గౌడ్ ఫైర్

రాష్ట్రాన్ని మాజీ సీఎం కేసీఆర్ అప్పుల పాల్జేశారని ఆరోపించారు. కేసీఆర్ చేసిన బాకీలను తమ ప్రభుత్వం కడుతోందని చెప్పుకొచ్చారు. మిగులు తెలంగాణ రాష్ట్రాన్ని బాకీ రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతోందని ఎద్దేవా చేశారు. ఇవాళ(మంగళవారం) గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు మహేష్ కుమార్ గౌడ్.బాకీ కార్డు అని బీఆర్ఎస్ నాయకులు అంటుంటే జనాలు నవ్వుతున్నారని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం బాకీ పడినట్లా..? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేరిస్తే బాకీ పడినట్లా..? అని నిలదీశారు. తెలంగాణ ప్రజల ఆత్మహత్యలకు కారణం కేసీఆర్ (%ఖజ=%) ప్రభుత్వమేనని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు డ్రామాలు చేస్తే ప్రజలు తిరుగబడతారని హెచ్చరించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు కలిసి పదేళ్లు కాపురం చేశారని ఆక్షేపించారు. ఇప్పటికీ బీఆర్ఎస్, బీజేపీ కలిసే ఉన్నాయని విమర్శించారు. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు.. ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో వారే చెప్పాలని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నల వర్షం కురిపించారు.బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. జీవితాంతం బీసీల పేర్లతో ఓట్లు అడిగిన వారు ఇప్పుడు ఎందుకు నోరు తెరవడం లేదని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు ఎక్కడ ఆగిందో ఈటల రాజేందర్ చెప్పాలని నిలదీశారు. ఈటల రాజేందర్ తాను ముదిరాజ్ బిడ్డనని అంటారని.. ఇప్పుడు బీసీల కోసం ఎందుకు మాట్లాడటం లేదని ఫైర్ అయ్యారు. బీసీల నోటి దగ్గర ముద్ద లాక్కుంటున్నా ఈటల, బండి సంజయ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కలిసి కోర్టులో పిల్స్ వేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆదిత్య వింటేజ్ నిర్మాణాలపై
## ఎంపీ రఘునందన్ ఫైర్

ప్రమేయంతో ఈ నిర్మాణాలు చేస్తున్నారని నిలదీశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నట్లు తెలిపారు. అలాగే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కాపీ పంపుతానని ఎంపీ చెప్పారు. పేదోడి ఇండ్లను అడ్డగోలుగా కూలగొడుతున్నారని...పెద్దలకు ఎలా అనుమతులు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కి చిత్త శుద్ధి ఉంటే ఈ నిర్మాణాన్ని ఆపాలన్నారు. నిర్మాణం ఆపకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు.హెచ్ఎమ్‌డీఏ అధికారులే కేసులు వేస్తారని.. మళ్లీ వారే అనుమతి ఇస్తారని విమర్శించారు. ఈ నిర్మాణ అనుమతులలో సీఎం రేవంత్ రెడ్డి ఇన్వాల్వ్ అయ్యారా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇన్వాల్వ్ అయ్యారా అని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, హద్దులు తొలగించారని క్రిమినల్ కేసులు నమోదు చేశారని.. ఈ నిర్మాణంలో సూట్ కేసులు అందుకుంటున్న మంత్రులు ఎవరో సీఎం రేవంత్ రెడ్డి విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ‘టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నీతి వాఖ్యలు చెబుతుంటారు.. అందుకే ఆయనకు చెబుతున్నాను.. మంత్రుల మీద చర్యలు తీసుకోమని ఏఐసీసీకి లేఖ రాయండి’ అంటూ హితవుపలికారు. వంద శాతం అవినీతి జరిగిందని.. అక్రమ నిర్మాణం జరిగిందని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# పూర్వోదయ పథకం కింద నిధులివ్వండి..
## నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ



# చదువులలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు సహకారం అందిస్తా :ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** ఉన్నత చదువులలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు అండగా ఉంటూ వారి కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గ్రూప్ 2 పరీక్షలోఉత్తీర్ణత సాధించి ఏ ఎస్ ఓ లా ఆఫీసర్ (తెలంగాణ సచివాలయం) గా ఎంపికైన ఎంపల్లి క్రాంతి రణ దేవ్ ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం శివ సాయి నగర్ లోని వారి నివాసంలో శాలువా కప్పి అభినందించారు. పేద కుటుంబాలలో చదువునభ్యసించే విద్యార్థులకు బి ఎల్ అర్ ట్రస్టు తరపున అవసరమైన ఛాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు ఎంబీబీఎస్ సీటు సంపాదించి ఫీజు చెల్లించని వారికి తాను ఫీజు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు మహేష్ కుమార్ గౌడ్ నేతలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన్ మొదటి అంతస్తు పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని , డా బిఆర్ అంబేద్కర్ భవన్ మొదటి అంతస్తు కొరకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ( %ూణఖీ% ) ధ్వారా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమ (సీడీపీ) నిధులతో సుమారు 40 లక్షల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ పన్నాల దేవేందర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ - హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ , మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి , డా. బిఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కర్రె శంకర్, ప్రధాన కార్యదర్శి మెండ రఘువరన్, పర్వతీ నరేందర్, హనుమండ్ల విజయ్, జితేందర్, బాలచందర్, సందీప్, సాయి, శ్రీనివాస్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 30 ( నమస్తే హైదరాబాద్):**ప్పల్ డివిజన్ సరస్వతి కాలనీ,స్వరూప్ నగర్ , సత్యనగర్ కాలనీ,పద్మావతి కాలనీ,సాయి బాబా కాలనీ,సాయి రామ్ కాలనీ,న్యూ శాంతి నగర్ లో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఆయా కాలనీలలో జరిగిన బతుకమ్మ సంబరాల వేడుకల్లో ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మహిళలతో కలిసి పాల్గొని బతుకమ్మ ఆడి పాడారు.పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ మన బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం,మహిళలు తీరొక్క పూలను పేర్చి రంగురంగుల బతుకమ్మలను తయారు చేశారు. బతుకమ్మలన్నీ ఒకదగ్గర పెట్టి వాటి చుట్టూ బతుకమ్మ ఆడుతూ.. పాటలు పాడుతూ ఘనంగా నిర్వహించారు. ‘వెళ్లిరా బతుకమ్మ.. మళ్లీరా బతుకమ్మ’ అంటూ వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమం లో కాలనీ మహిళలు,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న గండు కొమురయ్య కి ఆర్థిక చేయూత
## నిరుపేదలకు అండగా కొప్పుల హరిదీప్ రెడ్డి



**ఆత్మకూరు (ఎం) సెప్టెంబర్ 30,(నమస్తే హైదరాబాద్):** యాదాద్రి జిల్లా ఆత్మకూర్ (ఎం)మండలం లో ని సిద్దాపురం గ్రామానికి చెందిన గండు కొమురయ్య గత కొద్దీ రోజులు గా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో వారికీ మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి చేతుల మీదుగా వారికీ 10,000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, సోలిపురం వెంకట్ రెడ్డి, లోడి రాజేందర్,నిమ్మారెడ్డి నరేందర్ రెడ్డి, బండి మల్లయ్య,మంగ శ్రీనివాస్, నిమ్మారెడ్డి అశోక్ రెడ్డి,పెసరకాయల నర్సిరెడ్డి,బత్తిని శివ, యాట మల్లిఖార్జున,దండు మల్లేష్,దండు నవీన్, దండు శశి, బొంగు మధు, తదితరులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామంతాపూర్ డివిజన్ లో ప్రత్యేక పూజ లో పాల్గొన్న ఎం పి ఆర్





**ఉప్పల్, సెప్టెంబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** దేవి నవరాత్రుల సందర్భంగా ఇందిర నగర్ శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్, ఐకాన్ యూత్ అసోసియేషన్ ఇందిర నగర్, గంగా లక్ష్మి భవాని దేవాలయం ఇందిర నగర్,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో రఫిక్,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,అంబికా,గాయత్రి గౌడ్,పూస సత్తన్న, దివిటీ మల్లయ్య,సవుల శ్రీను,గూడమని భాస్కర్, మనోహర్, మధు, తరుణ్, చరణ్, వేణు మాధవ్, మణి ధర్.షాగా శ్రీధర్, బుల్లెట్ అశోక్, పంతులూరి భాస్కర్, చింటు, నవీన్, సలీం. సురేందర్,స్వామి,రమణ, మధు ,బాలు ,అంగల్ల సందీప్,సాయి,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గ మాత సన్నిధిలో పుస్తకాలు పంపిణీ చేసిన సహదేవ్



**పోచారం సెప్టెంబర్ 29 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని యమ్నంపేట లో ఉన్న దుర్గామాత సన్నిధిలో పేదలకు పుస్తకాలు పంపిణీ చేసిన యమనంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోలగొని సహదేవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి సన్నిధిలో బుక్కులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, యమనంపేట వాసులంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి వినోద్ రెడ్డి అశోక్ గౌడ్ బాలకృష్ణ స్పందన గౌడ్ శ్రావణ్ కుమార్ గౌడ్ మెట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ఇన్ చార్జీ దృష్టికి తీసుకెళ్లి పి ఎన్ టి కాలనీ రోడ్డు సమస్యను పరిష్కరించిన కంది శ్రవణ్ కుమార్ రెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ లోని పి ఎన్ టి కాలనీ ప్రజలు ఆకాలవర్షాల వల్ల రాకపోకలకు రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి కాలనీలో పర్యటించి పరిస్థితిని పరిశీలించి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హబ్సిగూడ డివిజన్లో అకాల వర్షాల వల్ల కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారని పర్యటించి సమస్యలు తీసుకొని పరిష్కరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి , హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ , డివిజన్ ప్రధాన-కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్(ధర్మా) , హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజన్న గారు, హబ్సిగూడా డివిజన్ సెక్రటరీ సుమన్ నాయక్ గారు, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా సద్దుల బతుకమ్మ ఆడుతున్న మహిళలు



**ఘట్కేసర్ సెప్టెంబర్ 30 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని కొండాపూర్ లో వెంకటేశ్వర కాలనీ 8వ వార్డులో మహిళలు సదుల బతుకమ్మ బతుకమ్మ ఆడిన మహిళలు. వెంకటేశ్వర కాలనీలో మహిళలు బతుకమ్మ ఆడడానికి డీజే మరియు గ్రౌండ్ ఆర్గనైజ్ చేసిన కే నాగరాజు, ఈ ఉపేంద్రరాణి. ఈ కార్యక్రమంలో కే పద్మావతి, కే భార్గవి సుమలత, సంధ్య, రజిత, భారతి, జ్ఞానేశ్వరి, సుజాత, పద్మ, కాలనీవాసులు పాల్గొన్నారు.



# సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కార్పొరేటర్ బర్నాల గీతా ప్రవీణ్





**ఉప్పల్, సెప్టెంబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** సద్దుల బతుకమ్మ పండుగని పురస్కరించుకొని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ లోని పలు కాలనీలో బస్తీల్లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చి బతుకమ్మ పండుగ ప్రత్యేకతను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నే కాకుండా దేశవ్యాప్తంగానే కాకుండా యావత్ ప్రపంచానికే బతుకమ్మ గొప్పతనాన్ని మన సాంప్రదాయాన్ని ఎంతో పెంపొందించారని, ప్రపంచంలో ఎక్కడైనా దేవుళ్లను పూజించే సాంప్రదాయాన్ని చూసాము కానీ పూలనే దేవుళ్ళుగా పూజించే సాంప్రదాయం కేవలం మన తెలుగు ప్రజలలోనే ఉన్నదని అన్నారు.

అదేవిధంగా చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ బతుకమ్మ పార్కులో అన్ని ఏర్పాట్లు చేశామని, డివిజన్ ప్రజలకు బతుకమ్మ ఆడడానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా బస్తీలలో, కాలనీలలో బతుకమ్మ సంపులకు కవర్లు మరియు జెసిపి తో బతుకమ్మ వేయడానికి సంపులు ఏర్పాటు చేశామని డివిజన్లో అన్ని ప్రాంతాలలో బతుకమ్మ నిమజ్జనానికి జిహెచ్ఎంసి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ద్వారా లైట్లు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.

బతుకమ్మ సంబరాల అనంతరం చిల్కానగర్ డివిజన్ ప్రజలందరికీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ దసరా శుభాకాంక్షలు తెలుపుతూ చిల్కానగర్ డివిజన్ ప్రజలు, ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ ఆ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అందరూ కూడ దసరా పండుగను పిల్లాపాపలతో సంతోషంగా జరుపుకోవాలని ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు.

# మల్లికార్జున నగర్ కాలనీ దుర్గ భవాని సన్నిధి వద్ద అంగరంగ వైభవంగా వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**ఉప్పల్, సెప్టెంబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** చిలుకానగర్ డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీలో దుర్గా భవాని సన్నిధి వద్ద సద్దుల బతుకమ్మ పండుగ వైభవంగా మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. కాలనీ మహిళలంతా ఐక్యంగా తిరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి దుర్గ భవాని సన్నిధికి చేరుకొని బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. చాలా సంతోషంగా ఆనందంగా అక్కా చెల్లెలు సద్దుల బతుకమ్మ మహా వైభవంగా జరుపుకోవడం జరిగినది. ఈ మహా సద్దుల బతుకమ్మ సహకరించిన సంఘీ స్వామి యాదవ్, అనిల్ కుమార్, బేకరీ తాటి సంపత్, సిహెచ్ గురునాథ్, వనమల్ల కిరణ్, గోవిందరెడ్డి, అరుణ్ కుమార్, శుభం సింగ్, మంగలి పల్లి మహేష్, బాలకృష్ణ, చిన్న, శ్రీకాంత్ యాదవ్, శరత్ రెడ్డి, మదన్ యాదవ్, అంజి శ్రీరామ్ తదితరులకు కాలనీ మహిళలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# మియాపూర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు. ...



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ డివిజన్ లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.సోమవారం రాత్రి మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి ఎన్క్లేవ్ ,ఎఫ్ సి ఐ , టి ఎన్ నగర్ కాలనీలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన బతుకమ్మ పండుగ అన్నారు . మహిళలు, యువతులు, చిన్నారులు పట్టు వస్త్రాలు, నూతన వస్త్రాలతో సాంప్రదాయబద్ధంగా తయారై తెలంగాణ ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. తీరొక్క పూలు, బంతి పూలతో సద్దుల బతుకమ్మను తయారు చేసి ప్రధాన కూడళ్ల వద్ద ఉంచి బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. తరతరాలుగా ఆడపడుచులు బతుకమ్మ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తూ ఆనందంగా ఆడుకునే పండుగ. తెలంగాణ ఆడపడుచులకు ఎంతో ఇష్టమైన పండుగ బతుకమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సుప్రజ, డివిజన్ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఖాజా, ఎఫ్సిఐ, టి ఎన్ నగర్ కాలనీ వాసులు చంద్రకళ, లక్ష్మీ, భవాని, శిరీష, లావణ్య, రేఖ, పద్మ, ఉమా కిషన్ శారద, చంద్రమౌళి, ఉదయ్, మహేందర్, సుభాష్, కిషోర్, ప్రగతి ఎనక్లేవ్ కాలనీ అధ్యక్షుడు రాంప్రభు, కాలనీ వాసులు, హేమ చౌదరి, రాజేంద్ర ప్రసాద్, చిరంజీవి, మోహన్, సుమన్, రాజు, శంషుద్దీన్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ అమ్మవారి ఆలయంలో నేడు చండీ హెూమం




**ఆత్మకూరు (ఎం),సెప్టెంబర్ 30 (నమస్తే హైదరాబాద్):** ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రం లో ని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం లో తొమ్మిదవ రోజు అమ్మవారు శ్రీ దుర్గా దేవి గా దర్శనం ఇచ్చారు. అమ్మవారిని నిమ్మకాయల తో అలంకరించారు ఆలయ ధర్మకర్తలు ఏనుగు సుగంధిని సురేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రేపు బుధవారం దేవాలయ ప్రాంగణంలో చండీ హెూమం నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తులు లోడి శంకర్ రోహిణి మనోహర్ లాల్ ఎద్దు మత్యగిరి కోల లక్ష్మయ్య పాల్గొన్నారు అమ్మవారి సేవ ను యువజన సంఘం సభ్యులు గట్టు విశాల్ సూర్య మహేశ్ బండారి సాయి కృష్ణ లోడి ప్రదీప్ ధనరాజ్ పవన్ లోడి సాయి కుమార్ సాయి చరణ్ లోడి వినోద్ లోడి మణికంఠ ఎల్మనేటి మత్యగిరి పాశం మణికంఠ శిగపంజాల వివేక్ వివేక్ రాజ్ బీసు నరేశ్ బూడిద శివ సాయిరాం నాతి పవన్ కోరే దుర్గా ప్రసాద్ ఉగ్గె ప్రమోద్ కోరె ప్రసాద్ పొన్నగాని నితీన్ కోరె హరీశ్ గట్టు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## పోచారం మున్సిపల్ ఉన్న దుర్గామాత మండపాలను దర్శించుకున్న మాజీ కౌన్సిలర్ అబ్బవతినీ నరసింహ



**పోచారం సెప్టెంబర్ 29 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపల్ పరిధిలో సోమవారం నాడు పోచారం మున్సిపల్ పరిధి లో ఉన్న దుర్గ మాత మండపాలను దర్శించుకున్న అబ్బవతినీ నరసింహ, పలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మండపాలలో తనను శాలువాతో సత్కరించడం జరిగింది. తాను మాట్లాడుతూ నవరాత్రుల్లో అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టకరమని, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని దేవుని ప్రార్థించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సామల బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడలో అంబరాన్నంటిన అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు



**ఉప్పల్, సెప్టెంబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** దమ్మాయిగూడ శ్రీ సాయి హరి హర ప్రశాంతి, బోరేద ఎంక్లేవ్ కమిటీ సభ్యులు కాలనీలో సోమవారం రాత్రి నిర్వహించిన బతుకమ్మ సంబరాలు సంబరాలు అంబరాన్నంటాయి. బతుకమ్మ సంబరాలు సాంప్రదాయబద్ధంగా జరిగన బతుకమ్మ సంబరాలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఉత్సాహంగా బతుకమ్మ ఆడి పాటలు పాడారు. కాలనీ మహిళలందరూ కలిసిమెలిసి సద్దుల బతుకమ్మ ఆడుతూ, అనంతరం కాలనీలో ఏర్పాటు చేసినటువంటి కొలనులో నిమజ్జనం చేశారు.

ఈ వేడుకలో చుట్టుపక్కల కాలనీల మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమానికి మరింత శోభ చేకూర్చారు.ఈ విజయవంతమైన నిర్వహణలో వేణు మాధవ్, ఎన్.ఎస్.ఎన్. మూర్తి, రమేష్, శ్రీనివాస్ కె, శ్రీనివాస్ బి, ప్రశాంత్, గిరిధర్, వెంకటరావు మిగిలిన కాలనీ సభ్యులు తమ ప్రత్యేక సహకారంహొఅందించారు.

# నేడు సీఎం ట్రాన్సిట్ హాల్ట్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం విజయనగరం జిల్లా పర్యటనకు వెళుతూ కొద్దిసేపు విశాఖ విమానాశ్రయంలో ఆగనున్నారు. విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం దత్తి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. విశాఖ నుంచి హెలికాప్టర్‌లో విజయనగరం చేరుకుంటారు. కార్యక్రమం ముగిసిన తరువాత అక్కడ నుంచి నేరుగా ఉండవల్లి వెళతారు. ముఖ్యమంత్రి టాన్సిట్ హాల్ట్ నేపథ్యంలో సీపీ శంఖబ్రతబాగ్చీ, డీసీసీ మేరీ ప్రశాంతి, సీఐఎస్ఎఫ్ అధికారి నవనీత్ కౌర్ విమానాశ్రయంలో భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు.వివిధ వర్గాలకు సామాజిక పింఛన్లు బుధవారం ఉదయం పంపిణీ చేయనున్నారు. జిల్లాలో 1,60,200 మందికిగాను రూ.70.04 కోట్లు గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి సోమవారమే అందజేశారు. నాలుగు గ్రామీణ మండలాల్లో 26,610మందికి రూ.11.02 కోట్లు, నగరంలో 1,33,590 మందికి రూ.58.83 కోట్లు వచ్చాయి. గత నెలలో నిలిపివేసిన దివ్యాంగులకు పింఛన్లు అందజేయనున్నారు.

# మున్సిపల్ స్టాఫ్ కు చీరలు, డ్రెస్సుల పంపిణీ చేసిన సామల సందీప్ రెడ్డి

### ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి మల్లారెడ్డి





**పోచారం ,సెప్టెంబర్ 30 (నమస్తే హైదరాబాద్) :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపల్ పరిధిలో సామల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో చీరలు, డ్రెస్సులు మున్సిపల్ సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ నియోజవర్గం శాసనసభ్యులు మాజీమంత్రి మల్లారెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సామల సందీప్ రెడ్డి, దుర్గ మాత మండపాలను దర్శించుకోవడం వారికి తగినంత తోడ్పాటు పడడం, ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని ఇంకా రాజకీయంగా ఎదగాలని సభ ముఖంగా తెలియజేశారు. సామల సందీప్ రెడ్డి మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవా అని, నాకున్న దాంట్లో కొద్దిగా సాయం చేస్తున్నానని, పిలవగానే వచ్చిన మల్లారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్లు మెట్టుబాల్ రెడ్డి, అబావతీ నరసింహ, సామల బుచ్చిరెడ్డి, శేఖర్ నల్లవెల్లి, కందుల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి

### ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి






**పోచారం, సెప్టెంబర్ 30 (నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలో అన్నోజిగూడ లోనీ శ్రీ సాయి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి విచ్చేశారు. బతుకమ్మని రంగు రంగు పూలతో అలంకరించి గౌరమ్మని పూజించి ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జాములయ్యే చందమామ రామ రామ ఉయ్యాలో రామనే శ్రీరామ ఉయ్యాలో అంటూ మహిళలు పాటలు పాడుతూ సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఎలాంటి హాని కలగకుండా చూసుకోవాలని, స్త్రీ నీ దేవునిలా పూజిస్తారని, అన్నివేళలా దుర్గ మాత కటాక్షం అందరి మీద ఉండాలని భగవంతుని ప్రార్థించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగుల కాలనీ లో ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

### బీజేపీ సేవాలో భాగంగా దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేసిన ఎస్టీ మోర్చా, బీజేపీ నాయకులు.



**పోచారం సెప్టెంబర్ 30 ( నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు భారతీయ జనతా పార్టీ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్షం కార్యక్రమం లో భాగంగా బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్ నేనావత్ నేతృత్వంలో పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ, కె ఎల్ మహేంద్ర నగర్ దివ్యాంగుల కాలనీలో దివ్యాంగులను గౌరవించుకునే కార్యక్రమం దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధివ్యాగులందరు హ్యాపీ బర్త్డే మోడీజీ అంటూ ప్రధాని నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిది బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ నాయక్, బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, బీజేపీ ఎస్టి మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నానావత్ బిక్కు నాయక్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, పోచారం మున్సిపల్ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్, మాజీ కౌన్సిలర్ గొంగళ్ల మహేష్, డి టి నాయక్, మున్సిపల్ ఉపాధ్యక్షులు గిరి, ప్రధాన కార్యదర్శులు కోన మల్లేష్, రేతి వెంకటేష్, కార్యదర్శి వంశీ కుమార్, శ్రీనివాసాచారి, తరుణ్ నాయక్, నూతన్ మిశ్రా,సరిత, కవిత, విజయ లక్ష్మి, రాధ, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికులకు బట్టలతోపాటు దసరా నజరానా ను అందజేసిన సామల సందీప్ రెడ్డి

### పారిశుద్ధ కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసిన పోచారం మున్సిపాలిటీ సిఐటియూ అధ్యక్షులు గాంధారి అశోక్



**పోచారం సెప్టెంబర్ 30 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపాలిటీ కార్మికులకు దసరా కానుకగా మహిళా కార్మికులకు చీరలు పురుషులకు నూతన వస్త్రాలతో పాటు పోచారం మున్సిపాలిటీలో పనిచేస్తున్నటువంటి ప్రతి కార్మికుడికి 500 రూపాయల నగదును అందజేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామల సందీప్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు అనునిత్యం ప్రజల శ్రేయస్సు కోసం కష్టించి పనిచేసే కష్టజీవులు ఈ దసరా పండుగ సందర్భంగా వారికి బట్టలు నగదు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో కూడా అవసరమైనప్పుడు మున్సిపాలిటీ కార్మికులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తారని ఆయన అన్నారు పారిశుద్ధ కార్మికుల బట్టల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపాలిటీ సిఐటియు అధ్యక్షులు గాంధారి అశోక్ మాట్లాడుతూ పోచారం మున్సిపాలిటీలో పనిచేస్తున్నటువంటి పారిశుద్ధ కార్మికులకు దసరా పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను నగదు బహుమతి అందజేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామల సందీప్ రెడ్డి కి కార్మికులు అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ సిఐటియు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వై చంద్రమౌళి ఉపాధ్యక్షులు పి.సదానంద్ ఎన్ చంద్రశేఖర్ జి ఎల్లమ్మ సహాయ కార్యదర్శులు జి మల్లేష్ పి ప్రవీణ్ జి సుజాత కోశాధికారి పి వినోద్ రెడ్డి సూపర్వైజర్స్ మోహన్ నర్సింగరావు సుభాష్ వినోద్ రెడ్డి అక్షయ్ శ్రీకాంత్ రెడ్డి సాయికిరణ్ వినోద్ ఏ బిక్షపతి పి మహేష్ దేవేందర్ అశోక్ సూపర్వైజర్స్ తో పాటు మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.

# పారుపల్లి గ్రామంలో దొంగల హల్ చల్

**నమస్తే హైదరాబాద్ ,సెప్టెంబర్ (30)యాదాద్రి జిల్లా,**ఆత్మకూర్ (ఎం): మండలంలో ని పారుపల్లి గ్రామంలో సోమవారం రాత్రి దొంగలు హల్ చల్ చేశారు.తాళం వేసి వున్న ఇళ్లను టార్గెట్ చేసుకొని దొంగతనాలు చేశారు.గ్రామంలో బద్దిపడగ నరేందర్ రెడ్డి ఇంట్లో, 4 తులాల బంగారం 25 తులాల వెండి,రుపాయలు 50000 నగదు అలానే అదే గ్రామానికి చెందిన లగ్గాని అయోధ్య ఇంట్లో 45000 రూపాయలు నగదు దొంగతనం చేశారు.ఆత్మకూర్ సీఐ.జె.హనుమంతు ఆధ్వర్యంలో క్లూస్ టీం, సంఘటన స్థలాని పరిశీలించి ఆధారాలు సేకరించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# తెలంగాణ కార్మిక సమాఖ్య (టికెఎస్) రాష్ట్ర కార్యదర్శిగా పడమటింటి యేసుపాదం



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)**దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన పడమటింటి యేసుపాదం తెలంగాణ కార్మిక సమాఖ్య (టి.కె.ఎస్) రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైనట్లు తెలంగాణ కార్మిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు కలకోటి రామన్న, రాష్ట్ర అధ్యక్షులు చిలుముల్ల సుజాత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా పడమటింటి యేసుపాదంకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం జనగామా జిల్లా ఇన్చార్జి బాధ్యతలు కూడా అప్పగించారు. రాష్ట్రంలో ఉన్న పోడు భూములకు పంచరాయి భూములకు అసైన్మెంట్ భూములకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని వారు అన్నారు. తెలంగాణ కార్మిక సమాఖ్య బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు సంపూర్ణ మద్దతిస్తుందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును సద్వినియోగపరుచుకొని రాజ్యాధికారం వైపు పయనిద్దాం రండి అని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పడమటింటి యేసుపాదం మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా కమిటీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని సంఘటిత, అసంఘటిత అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల హక్కుల సాధనకై నిరంతరం పోరాడుతానని అన్నారు. అక్టోబర్ 7వ తేదీన కార్మికుల హక్కుల సాధనకై నిర్వహించే మహా గర్జన చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : దసరా పర్వదినం పురస్కరించుకొని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో అమ్మవారి పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో , శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు,కాలనీ వాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):**దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి.తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలో సీతారాంపురం హెల్త్,ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బతుకమ్మ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గైనకాలజిస్ట్%ఢ%ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రీతి దయాల్ బతుకమ్మలను ఎంపిక చేసి,విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.మొదటి బహుమతి పుప్పాల సుగుణమ్మ,రెండవ బహుమతి నిమ్మల సుధా,మూడో బహుమతి దుక్కిడి లావణ్య అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రీతి దయాల్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ఒక ప్రతీక అని,ఆడబిడ్డల ఆత్మగౌరవానికి గొప్ప చిహ్నం అని,సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని,ప్రతి ఒక్కరు డ్రగ్స్,మత్తు పదార్థాల వ్యసనాలకి దూరంగా ఉండాలనీ,ఉన్నత చదువుల మీద దృష్టి పెట్టి మీరు పెట్టుకున్నా లక్ష్యాలని అందుకోని బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని,మహిళల్లో మరింత ఉత్సాహాన్ని,సాధికారతను పెంపొందించడానికి బతుకమ్మ పోటీలను నిర్వహించామని సీతారాంపురం హెల్త్,ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ అంబటి యాకన్న చెప్పారని,తాము కొన్నేళ్లుగా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,బతుకమ్మ పోటీల్లో ఎంపిక కాని వారు ఎవరూ నిరుత్సాహ పడకూడదని,దీన్ని ఒక ఛాలెంజ్ తీసుకొని మరింత ఉత్సాహంగా ముందుకెళ్లాలని,ప్రతి ఒక్కరూ తమ లక్ష్యసాధన కోసం కృషి చేయాలని,ప్రకృతిని ప్రేమించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతమన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ హనుమాజీ,ప్రధాన కార్యదర్శి పగిడిపెల్లి సతీశ్,సంయుక్త కార్యదర్శి సభ్యులు శివ కుమార్,సోమేశ్వర్,నాగరాజు,రమేశ్,మల్లేశ్,సమ్మయ్య,మల్లాజీ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ డివిజన్ లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కార్పోరేటర్ కక్కిరేణి చేతన హరీష్



**ఉప్పల్, సెప్టెంబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్, రామ్ రెడ్డి నగర్, గణేష్ నగర్, హబ్సిగూడ సీట్ నెంబర్ హబ్సిగూడ సీట్ - 8 తదితర ప్రాంతాల్లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాలు లో వైభవంగా బతుకమ్మ సంబరాలు కన్నుల పండుగ జరిగింది. బతుకమ్మ సంబరాలు హబ్సిగూడ కార్పోరేటర్ కక్కిరేణి చేతనహరి పాల్గొని బతుకమ్మ ఆడి మహిళలతో సందడి చేశారు.పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ మన బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని కార్పోరేటర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మహిళలు పెద్ద ఎత్తున సత్కరించారు.ఈ కార్యక్రమం లో కాలనీ మహిళలు,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం నూతన అధ్యక్షుడిగా రెడ్డి రాజుల అబ్బాసాయిలు ఏకగ్రీవంగా ఎన్నిక



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం దేవరుప్పుల గ్రామంలోని రజక సంఘం నూతనంగా కమిటీ అధ్యక్షుడిగా రెడ్డి రాజుల అబ్బ సాయిలును ఏగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బోనగిరి యాదగిరి, కార్యదర్శిగా రెడ్డి రాజుల శ్రీకాంత్, సహాయక కార్యదర్శిగా రెడ్డి రాజుల అశోక్, కోశాధికారిగా రెడ్డి రాజుల నరసయ్య, ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రెడ్డి రాజుల అబ్బ సాయిలు మాట్లాడుతూ రజక సంఘాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. రజక సంఘం కొరకు ఎంతవరకైనా పోరాడుతానని తెలిపారు. రజకులు అన్ని విధాలు వెనుకబడ్డారని రజకులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రెడ్డి రాజుల యాదగిరి, రెడ్డి రాజుల రమేష్, రెడ్డి రాజుల బిక్షపతి, రెడ్డి రాజుల సత్తయ్య, రెడ్డి రాజుల సోమయ్య, రెడ్డి రాజుల మల్లయ్య,బోనగిరి వెంకన్న, రెడ్డి రాజుల యాదయ్య, రెడ్డిరాజుల కృష్ణయ్య, బోనగిరి శ్రీను, రెడ్డి రాజుల కిరణ్, బోనగిరి యాకస్వామి, తదితరులు, పాల్గొన్నారు.

# దుర్గ మాత సన్నిధిలో పుస్తకాలు పంపిణీ చేసిన సహదేవ్



**పోచారం సెప్టెంబర్ 30 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని యమ్నంపేట లో ఉన్న దుర్గామాత సన్నిధిలో పేదలకు పుస్తకాలు పంపిణీ చేసిన యమనంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోలగొని సహదేవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి సన్నిధిలో బుక్కులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, యమనంపేట వాసులంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి వినోద్ రెడ్డి అశోక్ గౌడ్ బాలకృష్ణ స్పందన గౌడ్ శ్రావణ్ కుమార్ గౌడ్ మెట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాల్వ ఒడ్డు అభయాంజనేయ స్వామి దేవాలయం లో విశేష అభిషేకాలు, ఆకు పూజలు, అన్నదానం

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో ఈ రోజు , సెప్టెంబర్ నెల చివరి రోజు, 30 వ తేదీ, ఆశ్వీయుజ మాసం రెండవ మంగళవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించారు. అన్నదానం చేయించిన దాతలు చిలుకూరు వాస్తవ్యులు శ్రీ అలసకాని మాధవరావు, రాజ్యలక్ష్మి, దంపతులు, వారి కుటుంబ సభ్యులు,గుత్తా సాయిప్రసాద్, రంజిత, దంపతులు, భోజట్ల వినయ్, సరిత దంపతులు, మరియు రెడ్లకుంట గ్రామ వాస్తవ్యులు శ్రీ కునుగుంట్ల రవి, శ్రీదేవీ దంపతులు , వారి కుటుంబ సభ్యులు, అలవికాని సత్యవరప్రసాద్, అనురాధ దంపతులు, తదితరులు పాల్గొన్నారు.అన్నదాతలు ప్రత్యేకంగా స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజ లు చేసారు. తదుపరి ఆలయం ప్రాంగణంలో అన్నదాతలు చే 41 సార్లు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణము ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఆలయం అర్చకులు భక్తుల కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం 1 గంటకు భక్తులు కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు దాదాపు 600 వందల పై చిలుకు అన్ని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయం సంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు రజనీ కాంత్



ఆచార్య , కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాతలు కు స్వామి వారి మెమెంటో తో సన్మానం చేసి ఆశీర్వాదం అందజేసారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, మాదారపు, లక్ష్మయ్య, బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, కొడారు శ్రీనివాసరావు, కట్టెకోల చంద్రయ్య, గోపయ్య, వీరభద్రం, సుశీల, దొడ్డా వెంకటి, లక్ష్మీ, రోజా భవానీ, లక్ష్మి ,లావణ్య మంగమ్మ పద్మ, మరియు గ్రామం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోడ్రైవర్లకు భరోసా

**విశాఖపట్నం, సెప్టెంబరు 30** 'ఆటోడ్రైవర్ సేవలో' పథకానికి జిల్లాలో 25,193 మందిని అర్హులుగా అధికారులు గుర్తించారు. 784 దరఖాస్తులను తిరస్కరించగా, మరో 329 దరఖాస్తులు వివిధ స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు 'వాహనమిత్ర' పథకం కింద ఏడాదికి రూ.పది వేలు చొప్పున అందజేసేది. అయితే దానికి రెండు రెట్లు అధికంగా ఆటోడ్రైవర్ల నుంచి జరిమానాల రూపంలో తిరిగి వసూలుచేసేది. దీంతో ప్రభుత్వం తమ పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆటోడ్రైవర్లు ఆవేదన వ్యక్తంచేసేవారు. ప్రస్తుతానికి వస్తే...ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం 'స్త్రీశక్తి పథకం' కింద ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించింది. దాంతో ఆటోలకు డిమాండ్ కాస్త తగ్గడంతో వారంతా తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. 'ఆటోడ్రైవర్ సేవలో' పేరుతో ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున అందజేస్తానని ప్రకటించారు. ఈ పథకం కింద అర్హులైన వారంతా సెప్టెంబరు 17లోగా దరఖాస్తు చేసుకోవాలని ఉత్తర్వులు జారీచేశారు. జిల్లావ్యాప్తంగా 26,314 మంది 'ఆటోడ్రైవర్ సేవలో' పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. ఆనందపురం మండలం నుంచి 1,472 మంది, భీమిలి నుంచి 1,206, పద్మనాభం నుంచి 693, పెందుర్తి నుంచి 992, జీవీఎంసీ జోన్-1 నుంచి 656, జీవీఎంసీ జోన్-2 నుంచి 4,254, జోన్-3 నుంచి 2,679, జోన్-4 నుంచి 2,011, జోన్-5 నుంచి 4,640, జోన్-6 నుంచి 4,543, జోన్-7 నుంచి 3,168 దరఖాస్తులు అందాయి. వీటన్నింటినీ పరిశీలించిన అధికారులు 25,193 మందిని అర్హులుగా గుర్తించారు. 784 మంది దరఖాస్తుదారులు అనర్హులుగా పేర్కొంటూ తిరస్కరించారు. 63 దరఖాస్తులను హెూల్డ్‌లో ఉంచగా, ఎనిమిది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవికాకుండా వార్డు సచివాలయాల్లో 237 దరఖాస్తులు, ఎంపీడీవో కార్యాలయాల్లో 29 పెండింగ్‌లో ఉన్నాయి.

# పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ధర్మసాగర్ సెప్టెంబర్ 30 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామానికి చెందిన ఇరువురి కి అనారోగ్యం కారణంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరిగింది వారు తుమ్మనపల్లి రమ కి 17వేల రూపాయల చెక్కును అందజేశారు అలాగే వలిగే నర్సింగారావు కి 60 వేల రూపాయల చెక్కును వారి యొక్క కుటుంబ సభ్యులకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుడి వెనుక దేవేందర్ ఆధ్వర్యంలో చెక్కులను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవునూర్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దుర్గుణాల యాదగిరి వలిగే నాగరాజు బోళ్ల భరత్ రాంపాక రాజు వాంకె రాజు అరెల్లి రమేష్ గ్యారంపల్లి పవన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

## హాజరైన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి



**మేడిపల్లి, సెప్టెంబర్ 30 (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 25వ డివిజన్ విహారిక కాలనీ,శ్రీ సాయి నగర్ కాలనీ,సాయి హిల్స్ కాలనీ,క్రాంతి కాలనీ మరియు పలు డివిజన్ లలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, స్థానిక 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి హాజరైనారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువైన ఈ బతుకమ్మను డివిజన్ లోని కాలనీల మహిళలు,యువతులు రంగురంగుల పూలతో బతుకమ్మ లు పేర్చి సంప్రదాయ బద్ధంగా సద్దుల బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా ఆటపాటలతో ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కాలనీ ల అధ్యక్షకార్యదర్శులు, పెద్దలు,మహిళలు,యువతీయువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా భవాని ఉత్సవ సమితి కార్యక్రమంలో మండల నాయకులు

**తిరుమలగిరి, సెప్టెంబర్ 30 నమస్తే హైదరాబాద్** ప్రతినిధితిరుమలగిరి మండల కేంద్రం వెలిశాల గ్రామంలో శ్రీ దుర్గా భవాని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్ వారు మాట్లాడుతూ దుర్గ భవాని ఆశీస్సులు అందరి పైన ఉండాలని అందరూ ఆనందంగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత దేశంలో ప్రతి పండగ మనుషుల కలయిక, కుటుంబాల కలయిక మరియు మతాల కలయిక, ఆప్యాయత అనురాగాలతో ఒకరినొకరు మనస్ఫూర్తిగా పలకరించుకుంటూ కష్టసుఖాలు మాట్లాడుకుంటూ హాయిగా నవ్వుకోవడం కోసమే. బంధాల మధ్య ఏ చిన్న రాగద్వేషాలు ఉన్న అవన్నీ మర్చిపోయి, ఉన్న ఈ చిన్న జీవితాన్ని హాయిగా గడిపేద్దాం అని అన్నారు. ఆ దుర్గ భవాని కరుణ కృపా కటాక్షాలు ఎల్లవేళలా అందరి పైన ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవతను కోరుకుంటున్నాను అని అన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు ,పెద్ద ఎత్తున భక్తులు, నాయకులు తదితరులు పాల్గొని శ్రీ దుర్గా భవాని అమ్మవారి నీ దర్శించుకున్నారు.



# శ్రీ కాల్వ ఒడ్డు అభయాంజనేయ స్వామి దేవాలయం లో విశేష అభిషేకాలు, ఆకు పూజలు, అన్నదానం



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో ఈ రోజు , సెప్టెంబర్ నెల చివరి రోజు, 30 వ తేదీ, ఆశ్వీయుజ మాసం రెండవ మంగళవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించారు. అన్నదానం చేయించిన దాతలు చిలుకూరు వాస్తవ్యులు శ్రీ అలసకాని మాధవరావు, రాజ్యలక్ష్మి, దంపతులు, వారి కుటుంబ సభ్యులు,గుత్తా సాయిప్రసాద్, రంజిత, దంపతులు, భోజట్ల వినయ్, సరిత దంపతులు, మరియు రెడ్లకుంట గ్రామ వాస్తవ్యులు శ్రీ కునుగుంట్ల రవి, శ్రీదేవీ దంపతులు , వారి కుటుంబ సభ్యులు, అలవికాని సత్యవరప్రసాద్, అనురాధ దంపతులు, తదితరులు పాల్గొన్నారు.అన్నదాతలు ప్రత్యేకంగా స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజ లు



చేసారు. తదుపరి ఆలయం ప్రాంగణంలో అన్నదాతలు చే 41 సార్లు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణము ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఆలయం అర్చకులు భక్తుల కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం 1 గంటకు భక్తులు కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు దాదాపు 600 వందల పై చిలుకు అన్ని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయం సంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు రజనీ కాంత్ ఆచార్య , కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాతలు కు స్వామి వారి మెమెంటో తో సన్మానం చేసి ఆశీర్వాదం అందజేసారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, మాదారపు, లక్ష్మయ్య, బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, కొడారు శ్రీనివాసరావు, కట్టెకోల చంద్రయ్య, గోపయ్య, వీరభద్రం, సుశీల, దొడ్డా వెంకటి, లక్ష్మి, రోజా భవానీ, లక్ష్మి ,లావణ్య మంగమ్మ పద్మ, మరియు గ్రామం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు



**గిరిజన ప్రాంతంలో సాగుకు బీజం వేసిన ప్రభుత్వ అధికారి రాఘవేంద్రరావు**

**చేయూతనిచ్చిన కాఫీ బోర్డు, ఐటీడీఏ**

**కాఫీ సాగు, మార్కెటింగ్‌ను ప్రోత్సహిస్తున్న సీఎం చంద్రబాబు**

**కాఫీ బెర్రీ బోరర్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్న రాష్ట్ర ప్రభుత్వం**

**నేడు అంతర్జాతీయ కాఫీ దినోత్సవం సందర్భంగా...**

చింతపల్లి, సెప్టెంబరు 30 ఆదివాసీ రైతులు సంప్రదాయేతర పంటగా సాగు చేస్తున్న మన్యం(అరకు) కాఫీ ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు పొందింది. ఆదివాసీ రైతులు పండించిన కాఫీ గింజలను అరకు కాఫీ బ్రాండ్‌గా ఎగుమతులు చేస్తున్నారు. దీంతో ప్రపంచ దేశాల ప్రజలు అరకు కాఫీ రుచులను ఆస్వాదించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్యారిస్‌లో ఏర్పాటుచేసిన 'అరకు కాఫీ' కేఫ్‌లో ఇక్కడి గిరిజన రైతులు పండించిన కాఫీని సేవించేందుకు పలు దేశాల పర్యాటకులు క్యూ కడుతున్నారు. అరకు కాఫీ బిస్కెట్లు, చాక్లెట్లను కూడా తయారు చేసి విక్రయిస్తున్నారు. ఉత్తమ కాఫీ ఉత్పత్తుల్లో ప్రపంచ దేశాల సరసన భారతదేశాన్ని నిలబెట్టిన ఘనత కూడా అరకు కాఫీకే దక్కుతుందని కాఫీ బోర్డు అధికారులు చెబుతున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్‌కీబాత్ కార్యక్రమంలో అరకు కాఫీ ఖ్యాతిని ప్రత్యేకంగా ప్రస్తావించడం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరకు కాఫీని బాగా ప్రమోట్ చేయడంతో ప్రపంచ దేశాల కాఫీ ప్రియుల దృష్టి అరకు కాఫీపై పడింది.

భారత్ నుంచి ఎగుమతి అవుతున్న కాఫీ ఉత్పత్తుల్లో అరకు కాఫీ అగ్రస్థానంలో ఉంది. ఆదివాసీ రైతుల ఆర్థిక ప్రగతికి కాఫీ తోటలు ఎంతగానో దోహదపడుతున్నాయి. 2015 నుంచి ప్రపంచ దేశాల ప్రజలు అక్టోబరు ఒకటిన అంతర్జాతీయ కాఫీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కాఫీ దినోత్సవంలో 77 దేశాల ప్రజలు పాలుపంచుకుంటున్నారు. ఈ కాఫీ దినోత్సవంలోనూ అరకు కాఫీ రుచులపై పలు దేశాల ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్న అరకుకాఫీ సాగుపై అంతర్జాతీయ కాఫీ దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

కాఫీ పంటను ప్రప్ర?థంగా ఇథియోఫియా దేశీయులు గుర్తించారు. ఇథియోఫియాలో ఖాఫా అనే ప్రాంతంలో 1582లో కాఫీ సాగు ప్రారంభమైంది. ప్రస్తుతం కాఫీ సాగు 82 దేశాల్లో 22 లక్షల ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారు. భారతదేశంలో తొలిసాగు కర్ణాటకలోని చిక్మంగళూరులో 1670లో ప్రారంభమైంది. 1820లో విశాఖ ఏజెన్సీకి కాఫీ పంట వచ్చింది. తొలుత రైతులు పెరట్లో ఒకటీ, రెండు మొక్కలను సాగు చేసుకునేవారు. వీరు పండించుకున్న అతి తక్కువ కాఫీ గింజలను కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ఏజెన్సీకి రావడం ప్రారంభించారు. అనంతరం జైపూర్ సంస్థానాధీశులు అరకు, పాడేరు, చింతపల్లి, జీకేవీధి ప్రాంతాల్లో కాఫీ సాగును మొదలుపెట్టారు.

రాఘవేంద్రరావు కృషి ఫలితంగా..

విశాఖ ఏజెన్సీ ఆదివాసీ రైతులు కాఫీ సాగు ప్రారంభించడానికి ప్రభుత్వ అధికారి రాఘవేంద్రరావు కృషి ఫలితమేనని చెప్పక తప్పదు. కేంద్ర ప్రభుత్వ అధికారి అయిన ఆయన గిరిజన ప్రాంతాల్లో పర్యటించి కాఫీ సాగుపై లోతుగా అధ్యయనం, పరిశోధనలు చేశారు. విశాఖ ఏజెన్సీ కాఫీ సాగుకు అత్యంత అనుకూలమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. ఈ నివేదిక ఆధారంగా కాఫీ సాగుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయి. ఆయన పేరిట గూడెంకొత్తవీధి మండలంలో ఆర్‌వీనగర్(రాఘవేద్రరావు నగర్) గ్రామం, కాఫీ ఎస్టేట్ ఏర్పాటయ్యాయి.

అటవీశాఖ, కాఫీబోర్డు సంయుక్తంగా సాగు ప్రారంభం

విశాఖ ఏజెన్సీలో అటవీశాఖ, కాఫీబోర్డు సంయుక్తంగా 1970లో కాఫీసాగును ప్రారంభించింది. తొలుత కేవలం 300 హెక్టారుల్లో కాఫీ సాగు ప్రారంభించి రెండేళ్లలో 1200 హెక్టార్లకు విస్తరించింది. 1976 నుంచి ఏపీఎఫ్‌డీసీ(ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ) కాఫీ సాగును ఏజెన్సీలో పది మండలాల్లో విస్తరించింది. ప్రస్తుతం ఏపీఎఫ్‌డీసీ ఆధీనంలో 4,010 హెక్టారుల్లో కాఫీ సాగు జరుగుతోంది. కాఫీ సాగును కాఫీబోర్డు, ఏపీఎఫ్‌డీసీ విజయవంతంగా సాగుచేస్తుండడంతో ఐటీడీఏ రైతులకు కాఫీ పంటను పరిచయం చేసింది. 1974 నుంచి రైతులు కాఫీ సాగును ప్రారంభించారు. ప్రస్తుతం పాడేరు రెవెన్యూ డివిజన్‌లో 2.45 లక్షల ఆదివాసీ కుటుంబాలు 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు చేపడుతున్నారు.

కాఫీ బోర్డు ప్రత్యేక కృషి

దేశంలో కాఫీ సాగు విస్తరణలో కాఫీ బోర్డు ప్రధాన భూమిక పోషిస్తున్నది. ప్రధానంగా కాఫీ బోర్డు విస్తరణ, పరిశోధన రంగాలు స్థాపించి రైతులకు సేవలందిస్తున్నది. పాడేరు, అరకు, చింతపల్లి ప్రాంతాల్లో కాఫీ బోర్డు విస్తరణ కార్యాలయాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఐదు ప్రాంతీయ పరిశోధన స్థానాలను కాఫీబోర్డు ఏర్పాటు చేసింది. ఐదింటిలో ఒకటి ఏఎస్ఆర్ జిల్లా గూడెంకొత్తవీధి మండలం ఆర్‌వీనగర్ వద్ద 1976లో రీజనల్ రీసెర్చ్ స్టేషన్, 1982లో ప్రయోగశాలను ఏర్పాటుచేశారు. పరిశోధన స్థానంలో శాస్త్రవేత్తలు అధ్యయనం చేసి ఇప్పటికే పలు రకాల నాణ్యమైన విత్తనాలను రైతులకు అందజేస్తున్నారు.ఫైన్ అవార్డుల్లోనూ..కాఫీబోర్డు ప్రతిష్ఠాత్మకంగా దేశ వ్యాప్తంగా నిర్వహించే ఫైన్ కప్ అవార్డుల్లోనూ అల్లూరి జిల్లా ఆదివాసీ రైతులు సత్తాచాటుతున్నారు. గతంలో గిరిజన ప్రాంతంలో కాఫీ సాగు చేపడుతున్న ఏపీఎఫ్‌డీసీ 12 సార్లు ఫైన్ కప్ అవార్డులను దక్కించుకున్నది. ప్రతి ఏడాది పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రతి ఏడాది రైతులు నాణ్యమైన కాఫీ దిగుబడులు సాధించి ఫ్లేవర్ ఆఫ్ ఫైన్‌కప్ అవార్డును దక్కించుకుంటున్నారు. గత ఏడాది లంబసింగి పంచాయతీ అసరాడ గ్రామానికి చెందిన గిరిజన రైతు లాగరి వెంకటరావు ఫైన్ కప్ అవార్డులను సొంతం చేసుకున్నారు.కాఫీ బెర్రీ బోరర్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్న ప్రభుత్వంఅరకు కాఫీకి కాఫీ బెర్రీ బోరర్ కీటకం వ్యాప్తి చెందడంతో అధికారులు, రైతులు కలవరం చెందారు. మన్యం కాఫీకి పెనుముప్పు కమ్ముకొస్తుందని ముందుగానే పసిగట్టిన కేంద్ర కాఫీ బోర్డు శాస్త్రవేత్తలు, అధికారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి తాజా పరిస్థితిని అంచనా వేసి నివేదిక ఇచ్చారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా జోక్యం చేసుకుని కాఫీ బెర్రీ బోరర్‌ను సమర్థవంతంగా నియంత్రించాలని, గిరిజన కాఫీ తోటలను సంరక్షించాలని ప్రత్యేక ఉత్తర్వులు జారీచేశారు. దీంతో కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యాన, వ్యవసాయశాఖ అధికారులు గిరిజన ప్రాంతానికి తరలి వచ్చారు. అరకులోయ, చింతపల్లి ఉద్యాన పరిశోధన స్థానంలో 156 ఎకరాల్లో కాఫీ బెర్రీ బోరర్ వ్యాప్తి చెందినట్టు గుర్తించారు. 1,700 ఎకరాల్లో పాక్షికంగా కీటకం వ్యాప్తిచెందినట్టు నిర్ధారించి ఉద్యానశాఖ, కేంద్ర కాఫీ బోర్డు పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన నియంత్రణ చర్యలు ప్రారంభించి ప్రాథమిక దశలోనే వ్యాప్తిని అడ్డుకోగలిగారు.

# పూర్వోదయ పథకం కింద నిధులివ్వండి.. నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. దీనిలో భాగంగా.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌తో భేటీ అయ్యారు. పూర్వోదయ పథకం కింద ఏపీకి ఆర్థికసాయం చేయాలని కోరారు. పూర్వోదయ పథకం నిధులతో ఏపీలోని పలు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించినట్లు నిర్మలాసీతారామన్‌కు తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.. అనంతరం కేంద్రం జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సాగునీటి ప్రాజెక్టు నిధుల అంశంపై చర్చించారు. సీఎం వెంట కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు, రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్ ఉన్నారు.దేశంలోని తూర్పు రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం గతేడాది కేంద్రం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టింది. పూర్వోదయ పథకంలో బీహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేసింది. ఈ క్రమంలోనే.. పూర్వోదయ నిధులతో ఏపీలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సీఎం చంద్రబాబు.. నిర్మలాసీతారామన్‌కి వివరించారు. ప్రధానంగా.. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా యాక్షన్ ప్లాన్ తయారు చేసినట్లు తెలిపారు. ఆయా రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు.వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఆర్థిక అభివృద్ధికి పూర్వోదయ పథకం అమలు ఎంతో ఉపయోగపడుతుందన్నారు సీఎం చంద్రబాబు. ఆయా ప్రాంతాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా నిధులు ఇవ్వాలని నిర్మలాసీతారామన్‌ను కోరారు. ఇక.. దేశానికి తూర్పున ఉన్న ఐదు రాష్ట్రాల అభివృద్ధికి పూర్వోదయ పథకం అమలు చేయబోతున్నట్లు కేంద్రప్రభుత్వం గతేడాది బడ్జెట్ సమావేశాల్లో ప్రత్యేక ప్రణాళిక ప్రకటించింది. బిహార్, ఝూర?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌కు ఈ పథకాన్ని అమలు చేయబోతున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ అప్పట్లో ప్రకటించారు.

# కుండపోత వాన

పాడేరు, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో మంగళవారం భారీ వర్షాలు కురిశాయి. దీంతో గెడ్డలు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

పాడేరు మొదలుకుని జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవడంతో పాడేరు, జి.మాడుగుల మండలాల్లోని మత్స్యగెడ్డ ఉగ్రరూపం దాల్చింది. పాడేరు మండలంలోని మత్స్యగెడ్డ, రాయిగెడ్డ, చిలకలమామిడి గెడ్డ, పాడేరు, పెదబయలు మండలాలకు సరిహద్దున ఉన్న పరదానిపుట్టు గెడ్డ, జి.మాడుగుల, ముంచంగిపుట్టు, హుకుంపేట, డుంబ్రిగుడ మండలాల్లోని గెడ్డలు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో ముంచంగిపుట్టు, పెదబయలు, జి.మాడుగుల, జీకేవీధి మండలాల్లోని మారుమూల ప్రాంతాల్లోని గెడ్డలకు అవతల ఉన్న పల్లెల్లోని గిరిజనం ఇళ్లకే పరిమితమయ్యారు.

సీలేరు, ధారకొండలో..

సీలేరు: జీకేవీధి మండలం సీలేరు, ధారకొండ, దుప్పులవాడల్లో మంగళవారం కుండపోతగా వర్షం కురిసింది. తెల్లవారుజాము 3 గంటల నుంచి ఉదయం తొమ్మిది గంటల వరకు ఏకధాటిగా కురిసిన భారీ వర్షానికి సీలేరు, ధారకొండల్లో రోడ్లన్నీ జలమయమయ్యాయి. సీలేరులో అల్లూరి వీధి, దుర్గావీధిలోని లోతట్టు ప్రాంతంలో ఉన్న ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. డి.అగ్రహారం వద్ద కురిసిన భారీ వర్షానికి వంతెన పైనుంచి నీరు పొంగి ప్రవహించింది. నిమ్మచెట్టు గ్రామంలోకి కూడా వరద నీరు ప్రవేశించి గిరిజనులు అవస్థలు పడ్డారు.

కొట్టుకుపోయిన వంతెన

సీలేరు: భారీ వర్షానికి జీకేవీధి మండలం ధారకొండ పంచాయతీ పరిధిలోని గంగవరం తాత్కాలిక వంతెన మంగళవారం కొట్టుకుపోయింది. దీంతో చిన్నగంగవరం, పెద్దగంగవరం, అగ్రహారం, పేట్రాయి, జీ నేరేడుపల్లి, తదితర గ్రామాలతో పాటు ఒడిశా సరిహద్దు గ్రామాలకు కూడా రాకపోకలు నిలిచిపోయాయి.

జీకేవీధిలో..

గూడెంకొత్తవీధి: మండలంలో భారీ వర్షం కురిసింది. మంగళవారం మధ్యాహ్నం 12 గంట నుంచి రెండు గంటల వరకు, సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు కుండపోత వర్షం కురిసింది. వర్షానికి ప్రధాన రహదారులన్నీ వాగులను తలపించాయి. లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలు, చెరువులు వర్షపు నీటితో నిండిపోయాయి.

ముంచంగిపుట్టులో...

ముంచంగిపుట్టు: మండల పరిధిలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తేలికపాటి వర్షం కురిసింది. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా వర్షం పడడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. స్థానిక ప్రధాన రహదారి పైనుంచి వరదనీరు ప్రవహించింది. లక్ష్మీపురం, బూసిపుట్టు, బుంగాపుట్టు, రంగబయలు తదితర పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో గెడ్డలు వరద నీటితో ఉధృతంగా ప్రవహించాయి. మట్టి రహదారులు బురదమయంగా మారాయి. అటుగా రాకపోకలు సాగించేందుకు పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

పిడుగుపాటుకు విద్యార్థిని మృతి

అనంతగిరి: మండలంలోని పెదబిడ్డ పంచాయతీ చెరుకుమడత గ్రామంలో మంగళవారం పిడుగుపాటుకు ఓ విద్యార్థిని మృతి చెందింది. దీనికి సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. చెరుకుమడత గ్రామానికి చెందిన బడ్నాయిన కీర్తి (16) ఎస్.కోటలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. దసరా సెలవులకు ఇంటికి వచ్చింది. మంగళవారం భారీ వర్షం కురుస్తూ ఒక్కసారిగా పిడుగుపడింది. ఆ సమయంలో ఇంట్లో ఫోన్ మాట్లాడుతున్న కీర్తి ఫోన్ పడేసి సొమ్మసిల్లి పడిపోయి అపస్మారక స్థితికి చేరింది. దీనిని గమనించిన తల్లిదండ్రులు వెంటనే 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది ఆ విద్యార్థినిని పరీక్షించి అప్పటికే మృతి చెందినట్టు



నిర్ధారించారు. దీంతో తల్లిదండ్రులు గోపాల్, నాగమణి కన్నీరుమున్నీరుగా విలపించారు. చింతూరులో..చింతూరు: భారీ వర్షాలకు నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు భద్రాచలం వద్ద గోదావరి 50 అడుగులు, కూనవరం వద్ద గోదావరి 46 అడుగులు, చింతూరు వద్ద శబరి నది 34 అడుగులు మేర ఉధృతి ప్రవహిస్తోంది. దీంతో నిత్యావసరాలకే కాదు ప్రాణాలు నిలుపుకోవాలన్నా నాటు పడవలే శరణ్యమయ్యాయి. సోమవారం చింతూరు మండలం, పెద్ద సీతనపల్లికి చెందిన శ్యామల రత్తమ్మ పాము కాటుకు గురైంది. ఆమెను 12 కిలోమీటర్ల దూరంలో చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించడానికి ఆ కుటుంబం ఎంతో అవస్థ పడాల్సి వచ్చింది. కొంత దూరం ద్విచక్ర వాహనం, తదుపరి నాటు పడవపై సోకిలేరు దాటించి ఇక అక్కడ నుంచి ఆటోపై ఆస్పత్రికి తరలించాల్చి వచ్చింది. ప్రాణాపాయం నుంచి రత్తమ్మ బయట పడడంతో ఆమె కుటుంబం ఊపిరి పీల్చుకున్నారు.

# సగిలేరుకు వరద



గిద్దలూరు టౌన్, సెప్టెంబరు 30: గిద్దలూరు పట్టణం మీదుగా వెళ్లే సగిలేరుకు వరద చేరు తోంది. నల్లమల అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు సగిలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. కొండపేట సమీపంలోని ఆంజనేయస్వామి గుడి వెనుక ఉన్న నీటిగుండాల కారణంగా చిన్నపిల్లలు ఆప్రాంతాలకు వెళ్లవద్దని, ఈతకు వెళ్లేవారు కూడా వెళ్లకుండా పోలీసులను గస్తీ ఏర్పాటు చేశారు. అర్బన్ సీఐ కె.సురేష్ ఇప్పటికే ఒక ప్రకటనలో చిన్నపిల్లలను ఆప్రాంతాలకు పంపకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పెద్దలు కూడా ఎవరూ ఈతకు వెళ్లరాదని తెలిపారు. కెఎసపల్లె, దిగువమెట్ట, ఉప్పలపాడు ప్రాంతాలలో కూడా సగిలేరువాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఈ నీటితో భూగర్భజలాలు పెరుగుతాయని ప్రజలు భావిస్తున్నారు.

రామన్న కతువకు వరద

రాచర్ల : ప్రస్తుతం కురుస్తున్న వ ర్షాల కారణంగా రామన్న కతువకు వర్షపు నీరు భారీగా చేరుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత రెండు మూడు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి. నల్లమ ల అడవుల్లో కురుస్తున్న వర్షాల ప్రభావంతో వర్షపు నీరు రంగనాయక స్వామి దేవస్థానంలోని గుండానికి భారీగా చేరి అదనపు నీరంతా గుండం నుంచి గుండ్లకమ్మ వాగు ద్వారా చిన్నగానిపల్లె గ్రామ సమీపంలోని రామన్న కతువకు చేరుతోంది. వరదనీరు అధికంగా చేరడంతో కతువ నిండి అలుగు పారుతూ వరద నీటితో కళకళలాడుతుంది. వర్షాల ప్రభావంతో గుండ్లకమ్మ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. చోళవీడు సమీపంలోని గుండ్లకమ్మ వాగు ద్వారా ప్రవహించే వరద నీరు అక్కపల్లి, తురిమెళ్ల గ్రామాల మీదుగా ప్రవహిస్తూ భారీ స్థాయిలో కంభం చెరువుకు చేరుతుంది.

# కనకదుర్గా కరుణించమ్మా



మార్కాపురం వన్‌టౌన్, సెప్టెంబరు 30 : దసరా శరన్ననవరాత్రులను పురస్కరించుకుని అమ్మవార్లు మంగళవారం వివిధ రూపాల్లో భక్తలకు దర్శనం ఇచ్చారు. అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు రాజ్యలక్ష్మీ అమ్మవారి మూలవిరాట్ ఉత్సవ మూర్తికి అభిషేకాలు, అలంకరణ నిర్వహించారు. శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి అమ్మవారు వేదలక్ష్మి అలంకారంలో దర్శనం ఇచ్చారు. ఈవో గొలమారి శ్రీనివాసరెడ్డి కార్యక్రమాలు పర్యవేక్షించారు. మార్కండేశ్వర స్వామి ఆలయంలో జగదాంబ మహాచండీ అలంకారంలో దర్శనమిచ్చారు. ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి భక్తులకు సౌకర్యాలు కల్పించారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చారు. జవహర్ నగర్‌లోని ఆమలక లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో విజయలక్ష్మి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఆయా ఆలయాల వద్ద పెద్దఎత్తున ప్రసాద పంపిణీ నిర్వహించారు.త్రిపురాంతకం : శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి శ్రీమత్ బాలా త్రిపురసుందరీదేవి అమ్మవారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రుల్లో అమ్మవారు మంగళవారం మహాదుర్గ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారు. మహాదుర్గగా అమ్మవారు నందివాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కంభం : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ కోట సత్యమాంబ దేవి మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి 9వ రోజు మంగళవారం దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

మార్కాపురం రూరల్ : జమ్మనపల్లి గ్రామంలో ని ముద్దసానమ్మ ఆలయంలో అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకణలో దర్శనమిచ్చారు.

తర్లుపాడు : మండలంలోని నాగెళ్లముడుపులోని శ్రీమత్ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. వేదపండితులు గణవరపు శర్మ, దేవులపల్లి పవర్ కుమార్ శర్మ, శ్రీధర్ సుబ్రహ్మణ్యం, ఓరుగంటి శివకుమార్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త కూనంపులి కుమార్ భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.గిద్దలూరు దసరా నవరాత్రుల్లో భాగంగా మంగళవారం శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దుర్గాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా దుర్గాష్టమి వేషధారణలతో చేసిన ప్రదర్శనలు అందరినీ అలరించాయి. రాత్రి బొమ్మ దున్నపోతును నరికి వేడుకలు నిర్వహించారు. షరాఫ్ బజారులోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి వారు కృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

పెద్దదోర్నాల : వాసవీదేవి అమ్మవారు దుర్గాదేవి అలంకారంలోదర్శనమిచ్చారు.పోలేరమ్మ, సాయిబాబా, శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయాల్లో అమ్మవారు పూజలందుకున్నారు.

రాచర్ల : దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు మంగళవారం శ్రీ దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. మండల కేంద్రమైన రాచర్ల శ్రీ పట్టాభి రామాలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వాసవీ మాతకు పట్టువస్త్రాల సమర్పణ

కొమరోలు : అమ్మ దయతో ప్రజలంతా ఆరోగ్యంగా.. ఆనందంగా ఉండాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రార్థించారు. శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో మంగళవారం ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, సతీమణి పుష్పలీల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అధ్యక్షుడు తుమ్మలపెంట వెంకటరమణ, పూజారి గౌరిపెద్ది హరిశర్మ, ఆర్యవైశ్య సంఘం నాయకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అశోక్‌రెడ్డి దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆర్యవైశ్య, యువజన, వర్తక సంఘం, కిరాణామర్చంట్ వంటి వివిద సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొమరోలు, ఇడమకుల్లు సొసైటీ అధ్యక్షుడు ముత్తుముల సంజీవరెడ్డి, బిజ్జం రవింద్రారెడ్డి, ఏఎంసీ చైర్మన్ బాలయ్య, ఉపాధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి, డైరెక్టర్ తిరుమలరెడ్డి, నాయకులు పులకుర్తి వెంకటేశ్వర్లు, శ్రీనివాసచౌదరి, పార్టీనాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏపీలో మరిన్ని విమానాశ్రయాలు నిర్మించబోతున్నాం..

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన బిజీబిజీగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో %జ××% సదస్సుకు చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరిశ్రమలను %జ××% నిరంతరం ప్రమోట్ చేస్తోందని తెలిపారు. ఏపీలో ఏడోసారి %జ××% సదస్సు నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే పలుమార్లు వివిధ దేశాల్లో పారిశ్రామికవేత్తలను కలిశామని గుర్తు చేశారు. వారితో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రాలను ప్రమోట్ చేసుకునేందుకు %జ××% శక్తివంతమైన వేదికని నొక్కిచెప్పారు. రాష్ట్రాల భాగస్వామ్యం లేకుండా భారత వృద్ధి సంపూర్ణం కాదని వివరించారు. రాష్ట్రాలు పెట్టుబడులను ఆకర్షించేందుకు సరైన వేదిక %జ××% అని ఉద్ఘాటించారు.ఏపీలో మరిన్ని విమానాశ్రయాలు నిర్మించబోతున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏపీని ఉత్తమమైన లాజిస్టిక్స్‌కు కేంద్రంగా చేయాలనేది లక్ష్యమని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ ముందుందని చెప్పుకొచ్చారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మార్పు వచ్చిందని స్పష్టం చేశారు. పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఎప్పుడు ఆకర్షిస్తూ.. ఉండాలని సూచించారు. ఆదాయం సృష్టించడం ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందుతాయని ధీమా వ్యక్తం చేశారు. తద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చని చంద్రబాబు స్పష్టం చేశారు.




# గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక చట్టాలు

పార్వతీపురం రూరల్, సెప్టెంబరు 30 గిరిజనుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నాయని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎం.బబిత తెలిపారు. రాజ్యాంగంలో వారికి ప్రత్యేక హక్కులు కల్పించినట్లు చెప్పారు. మంగళవారం చిన మరికి గ్రామంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గిరిజనుల సాధికారిత, సమానత్వం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు, ప్రణాళికలు అమలు చేస్తున్నా యన్నారు. వాటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. అదనపు జిల్లా న్యాయాధికారి ఎస్.దామోదరరావు మాట్లాడుతూ.. గిరిజనులకు ఆధారమైన భూమి, అడవులను కాపాడుకోవడానికి ప్రభుత్వాలు కల్పించిన హక్కులు తోడ్పడతాయని తెలిపారు.

సత్ప్రవర్తనతో శిక్షణను పూర్తి చేయండి

బెలగాం : సత్ప్రవర్తనతో మెలిగి ఖైదీలు శిక్షణను పూర్తి చేయాలని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎం.బబిత సూచించారు. మంగళవారం పార్వతీపురం సబ్ జైలులో వసతులను పరిశీలించారు. ఆహారం, వైద్య సౌకర్యాలు, ఖైదీల శారీరక, మానసిక ఆరోగ్యంపై ఆరా తీశారు. అనంతరం నాణ్యమైన ఆహారం అందుతుందా? లేదా అని ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. జైలులో రికార్డులను పరిశీలించిన అనంతరం ప్రిజన్ లీగల్ ఎయిడ్



క్లినిక్‌పై వివరించారు. అడ్వకేట్, పారా లీగల్ వాలంటీర్ ఖైదీలకు అవసరమైన న్యాయసలహాలు అందిస్తారని చెప్పారు. ఆమె వెంట లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ ఎ.కృష్ణప్రసాద్, పార్వతీపురం అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి జె.సౌమ్యజోష్ఫిన్, పార్వతీపురం రూరల్ సీఐ రంగనా?థం తదితరులు ఉన్నారు.

# తొక్కిసలాట కేసు..



తమిళనాడులోని కరూర్ తొక్కిసలాట కేసులో తమిళగ వెట్రీ కజగం (టీవీకే)కు చెందిన ఇద్దరు నాయకులను 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపినట్లు పోలీసులు తెలిపారు.

నటుడు, రాజకీయ నాయకుడు విజయ్ ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించగా, దాదాపు 60 మంది గాయపడ్డారు. రిమాండ్‌కు గురైన వ్యక్తులు కరూర్ వెస్ట్ జిల్లా కార్యదర్శి వీపీ మథియలగన్, కరూర్ సెంట్రల్ జిల్లా కార్యదర్శి కాశి పౌన్‌రాజ్. పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో ఇద్దరి పేర్లను నమోదు చేసి, తరువాత అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు టీవీకే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నిర్మల్ కుమార్ లపై కూడా కేసు నమోదు అయింది. అయితే వారిని ఇంకా అరెస్టు చేయలేదు.భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 105 (హత్యతో సమానం కాని నేరపూరిత నరహత్య), సెక్షన్ 110 (అపరాధ హత్యకు ప్రయత్నించడం), సెక్షన్ 125 (జీవితానికి ముప్పు కలిగించడం), సెక్షన్ 223 (ఆదేశాన్ని పాటించకపోవడం) వంటి అనేక సెక్షన్ల కింద అధికారులు నిందితులపై అభియోగాలు మోపారు. టీవీకే చీఫ్ హాజరైన పార్టీ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటకు గల కారణాలు, పరిస్థితులను పరిశోధించడానికి తమిళనాడు ప్రభుత్వం రిటైర్డ్ జడ్జి అరుణా జగదీశన్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. తమిళనాడులో ఎన్డీఏ ప్రతినిధి బృందం పర్యటన తొక్కిసలాటకు గల కారణాలను తెలుసుకోవడానికి బిజెపి ఎంపి హేమ మాలిని నేతృత్వంలోని ఎనిమిది మంది సభ్యుల ఎన్డీఏ ప్యానెల్ మంగళవారం కరూర్ చేరుకుంది.

# సినిమా



## ఒకప్పుడు హైదరాబాద్‌లో స్వీట్స్ బిజినెస్.. ఇప్పుడు టాలీవుడ్ హీరో కమ్ డైరెక్టర్.

పై ఫొటోలో ఉన్నదెవరో గుర్తు పట్టారా? అతను తెలుగు సినిమా ఇండస్ట్రీలో మల్టీ ట్యాలెంటెడ్ పర్సన్. మొదట సైడ్ ఆర్టిస్టుగా కెరీర్ ప్రారంభించాడు. ఆ తర్వాత హీరోగానూ అదృష్టం పరీక్షించుకున్నాడు. స్క్రీన్ రైటర్ గా, మ్యూజిక్ కంపోజర్ గానూ సత్తా చాటాడు. వీటన్నిటికంటే ట్యాలెంటెడ్ డైరెక్టర్ గా తెలుగు సినిమా ఇండస్ట్రీలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తన 32 ఏళ్ల సినిమా కెరీర్ లో 42 ఎవర్ గ్రీన్ మూవీస్ ను తెరకెక్కించి దిగ్గజ దర్శకుల్లో ఒకరిగా నిలిచాడు. తూర్పు గోదావరి జిల్లాలో ఒక గ్రామంలో ఇతను పుట్టాడు. భీమవరంలో పీజీ పూర్తి చేశాడు. చాలా మంది లాగే సినిమాలపై మక్కువతో మద్రాస్, హైదరాబాద్ నగరాలు చుట్టేశాడు. ఈ క్రమంలోనే హైదరాబాద్ లో ఓ స్వీట్ షాప్ కూడా నడిపాడు. అందులో లడ్డూలు, కాజాలు తదితర స్వీట్లను స్వయంగా తనే తయారు చేసి విక్రయించాడు. అలా వచ్చిన డబ్బులతోనే సినిమా ఆడిషన్స్ కు హాజరయ్యాడు. మొదట కొన్ని సినిమాల్లో చిన్న చితకా పాత్రలు పోషించాడు. సహాయక నటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించాడు. ఆ తర్వాత హీరోగానూ అదృష్టం పరీక్షించుకున్నాడు. కానీ ఎందుకో సక్సెస్ అవ్వలేకపోయాడు. దీంతో తనే మెగా ఫోన్ పట్టుకున్నాడు. కెమెరా ముందు నుంచి కాకుండా కెమెరా వెనక్కు వెళ్లి యాక్షన్ కట్ చెప్పాడు. డైరెక్టర్ గా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ కొట్టాడు. అలీ లాంటి కమెడియన్ ను కూడా హీరోగా తీసి బ్లాక్ బస్టర్ కొట్టిన ఘనత ఈ టాలీవుడ్ డైరెక్టర్ సొంతం. మరి ఈ పాటికే అర్థమై ఉంటుంది మనం ఎవరి గురించి మాట్లాడుకుంటున్నామో? . యస్. ఇందులో ఉన్నది మరెవరో కాదు టాలీవుడ్ డైరెక్టర్ ఎస్వీ కృష్ణా రెడ్డి.కెరీర్ ప్రారంభంలో మెగాస్టార్ చిరంజీవి కిరాతకుడు సినిమాలో క్యామియో రోల్ లో కనిపించాడు ఎస్వీ కృష్ణారెడ్డి. అలాగే 'పగడాల పడవ' అనే సినిమాలో హీరోగానూ యాక్ట్ చేశాడు. అయితే ఆ తర్వాత డైరెక్టర్ గా మారి కొబ్బరి బొండం మొదలుకొని, రాజేంద్రుడు గజేంద్రుడు, మాయలోడు, శుభలగ్నం, ఆహ్వానం, మావి చిగురు, యమలీల, నెంబర్ వన్, వినోదం, ఎగిరేపావురమా, ఆహ్వానం, ఉగాది, ఊయల, ప్రేమకు వేళాయెరా, పెళ్లి పీటలు తదితర సూపర్ హిట్ సినిమాలను తెరకెక్కించారు కృష్ణారెడ్డి. మధ్యలో ఉగాది, అభిషేకం తదితర సినిమాల్లో మళ్లీ హీరోగానూ నటించి మెప్పించాడు. నితిన్ నటించిన సంబరం సినిమాలోనూ ఓ స్పెషల్ రోల్ లో సందడి చేశారు.చివరిగా ఆర్గానిక్ మామా హైబ్రిడ్ అల్లుడు సినిమాతో మన ముందుకు వచ్చారు ఎస్వీ కృష్ణారెడ్డి. ప్రస్తుతం వేద వ్యాస్ అనే సినిమాను తెరకెక్కిస్తున్నారీ సీనియర్ డైరెక్టర్.





## బీట్‌రూట్ జ్యూస్ అలాంటి వారికి విషంతో బరాబర్.. వామ్మో.. పెద్ద కథే ఉందిగా..

బీట్‌రూట్ ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలకు మూలం.. దుంపజాతికి చెందిన బీట్‌రూట్‌లలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. నైట్రేట్లు, పొటాషియం, ఫైబర్, ఐరన్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి.. ఇంకా రక్తపోటును నియంత్రిస్తాయి.. గుండె ఆరోగ్యాన్ని పెంచుతాయి.. శక్తినివ్వడంతోపాటు.. రక్తహీనతను తగ్గిస్తాయి.. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.. ఇంకా మెరుగైన జీర్ణక్రియకు సహాయపడతాయి. అందుకే.. బీట్‌రూట్‌లు ఆరోగ్యానికి చాలా మంచివని. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.. అయితే.. తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయమవుతాయి. కానీ కొంతమంది ఈ బీట్‌రూట్ జ్యూస్ తాగకూడదు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఇది వారికి ప్రయోజనం కంటే ప్రమాదకరం..నిజానికి, బీట్‌రూట్‌లో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. ఖాళీ కడుపుతో బీట్‌రూట్ రసం తాగడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. బీట్‌రూట్‌లో ఖనిజాలతోపాటు.. ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఫోలేట్, పొటాషియం, మాంగనీస్, ఐరన్ , విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరాన్ని అనేక ఆరోగ్య సమస్యల నుండి కాపాడతాయని నిపుణులు చెబుతున్నారు.

కానీ దాని జ్యూస్ కొంతమందికి విషపూరితం కావచ్చని పేర్కొంటున్నారు. ముఖ్యంగా తక్కువ రక్తపోటు ఉన్నవారు బీట్‌రూట్ రసం తాగకుండా ఉండాలి. బీట్‌రూట్‌లోని సమ్మేళనాలు రక్తపోటును మరింత తగ్గిస్తాయి.అలాంటి వారు అనుకోకుండా బీట్‌రూట్ రసం తాగితే.. వారికి ఆకస్మికంగా తలతిరుగుడు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపించవచ్చు. అందుకే తక్కువ రక్తపోటుతో బాధపడేవారు ఎల్లప్పుడూ బీట్‌రూట్ రసం తీసుకోవడం మానుకోవాలని సూచిస్తున్నారు.



## అవకాడో వీరికి విషంతో సమానం..

అవకాడో పండ్లు ఇప్పుడు అన్ని చోట్ల లభిస్తున్నాయి. కొందరు దీనిని 'హృదయ మిత్రుడు' అని పిలుస్తారు. మరికొందరు దీనిని 'బరువు తగ్గడానికి మేజిక్ ఫ్రూట్' అని పిలుస్తారు. అయితే అవకాడో పండు అందరికీ ఒకే విధంగా మేలు చేస్తుందా? లేదా? అనే సందేహం చాలా మందికి ఉంటుంది. అవకాడో ఎవరికి ఏ విధంగా ఉపయోగకరంగా ఉంటుందో ఇక్కడ తెలుసుకుందాం..గుండె రోగులకు

అవకాడోలో ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను తగ్గించడంలో సహాయపడుతుంది. దీన్ని క్రమం తప్పకుండా తినడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది.

డయాబెటిక్ రోగులు

ఇది దాదాపు చక్కెర రహితం. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది.బరువు తగ్గాలనుకునే వారికి ఇందులోని ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు కడుపు నిండుగా ఉంచుతాయి. అధిక ఆకలిని తగ్గిస్తుంది. కేలరీల నియంత్రణను సులభతరం చేస్తుంది. చర్మం, జుట్టు సంరక్షణకు కూడా ఉపయోగపడుతుంది. ఇందులోని విటమిన్ %జు%, విటమిన్ %జ%, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ప్రకాశవంతం చేస్తాయి. జుట్టును బలపరుస్తాయి.

అవకాడోను ఎవరు తినకూడదంటే?

అధిక బరువు లేదా ఊబకాయం ఉన్నవారు ముట్టుకోకూడదు. అవకాడోలో కొవ్వు ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ, దానిలో కేలరీలు చాలా ఎక్కువగా ఉంటాయి. వీటిని ఎక్కువగా తింటే బరువు పెరిగే ప్రమాదం ఉంది. కిడ్నీ రోగులు దీనిని మితంగా తినాలి. ఎందుకంటే ఇందులో పొటాషియం చాలా ఎక్కువగా ఉంటుంది. మీకు మూత్రపిండాల సమస్యలు ఉంటే అదనపు పొటాషియం శరీరానికి హానికరం కావచ్చు. లాటెక్స్ అలెర్జీలు ఉన్నవారు కూడా వీలైతే దానిని నివారించాలి. లాటెక్స్ అలెర్జీలు ఉన్న రోగులకు కూడా అవకాడో తినడం వల్ల అలెర్జీలు వస్తాయి. మీకు కాలేయ సమస్యలు ఉంటే అవకాడో విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటేఅవకాడో కాలేయంపై ఒత్తిడి తెస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ప్రతిరోజూ సగం అవకాడో (సుమారు 50-70 గ్రాములు) తింటే సరిపోతుందని అంటున్నారు. గుండె,మధుమేహ రోగులు దీన్ని రెగ్యులర్ డైట్‌లో ఉంచుకోవడం మంచిది. కిడ్నీ, లివర్ రోగులు మాత్రం వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే దీనిని తినాలి. అవకాడో నిస్సందేహంగా 'సూపర్‌ఫుడ్'. కానీ ఇది అందరికీ ఒకేలా ఉండదు. ఇది కొంతమందికి మేలుచేస్తే.. మరికొందరి ఆరోగ్యానికి ప్రమాదం. కాబట్టి ఎంత తినాలి అనేది ప్రతి ఒక్కరి శరీర స్థితిపై ఆధారపడి ఉంటుంది.

## శుభ్మన్ గిల్ కీలక నిర్ణయం..

ఆసియా కప్ గెలిచిన తర్వాత, వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌ను గెలవడమే టీమిండియా తదుపరి లక్ష్యం. టెస్ట్ సిరీస్ అక్టోబర్ 2న ప్రారంభమవుతుంది. ఈ సిరీస్ కోసం టీమిండియా ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించింది. మంగళవారం, అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో మొత్తం జట్టు ప్రాక్టీస్ చేసింది. అక్కడ చాలా ప్రత్యేకమైన సంఘటన జరిగింది. ముగ్గురు ఆటగాళ్లు తప్ప మిగతా ఆటగాళ్లందరూ ఈ ప్రాక్టీస్ సెషన్‌కు హాజరయ్యారు. జస్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ అందరూ విశ్రాంతి తీసుకున్నారు. మరోవైపు, ఆసియా కప్‌లో బ్యాటింగ్‌తో విఫలమైన తర్వాత కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ ప్రాక్టీస్ సమయంలో ఒక కీలక నిర్ణయం తీసుకున్నాడు.గిల్ కీలక నిర్ణయం..

ఆసియా కప్ అంతటా శుభ్‌మాన్ గిల్ ఒక్క అర్ధ సెంచరీ కూడా సాధించలేకపోయాడు. అయితే, అతను ఇప్పుడు వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌లో మంచి ప్రదర్శన ఇవ్వడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాడు. గిల్ అహ్మదాబాద్‌లో తరచుగా తన నెట్‌లను మారుస్తూ, పేస్, స్పిన్‌కు వ్యతిరేకంగా సిద్ధమయ్యాడు. అతను త్రోడౌన్‌లకు వ్యతిరేకంగా కూడా ప్రాక్టీస్ చేశాడు. అయితే, ఇక్కడ కీలక విషయం ఏమిటంటే గిల్ తన బ్యాటింగ్‌తో ఇబ్బంది పడ్డాడు. బంతి తరచుగా అతని బ్యాట్‌కు దగ్గరగా వెళుతుంది. అతను బంతిని మిడిల్ చేయలేకపోయాడు. ఇది అతనికి ఆందోళన కలిగించే విషయం.శుభ్‌మన్ గిల్ ఫామ్‌లో లేకపోవచ్చు. కానీ, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ ఫామ్‌లో ఉన్నారు. ధ్రువ్ జురెల్ కూడా నెట్స్‌లో బాగా బ్యాటింగ్ చేశారు. సాయి సుదర్శన్, పడిక్కల్ కూడా బాగా బ్యాటింగ్ చేశారు. బౌలింగ్ గురించి చెప్పాలంటే, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ నెట్స్‌లో 45 నిమిషాలు ప్రాక్టీస్ చేశారు. వెస్టిండీస్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ టీమిండియాకు చాలా కీలకం. గత స్వదేశీ సిరీస్‌లో, టీమిండియా న్యూజిలాండ్ చేతిలో 0-3 తేడాతో ఓడిపోయింది. ఇది ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోవాలనే వారి ఆశలను దెబ్బతీసింది.



## ఇకనైనా పిల్ల చేష్టలు మానుకో.

ఆసియా కప్ 2025 ఫైనల్ తర్వాత జరిగిన ట్రోఫీ ప్రజంటేషన్ (బహుమతి ప్రదానోత్సవం) వివాదం ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) వరకు చేరింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్, ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ వ్యవహారశైలిపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. విజేతగా నిలిచిన టీమ్ ఇండియాకు ట్రోఫీ ఇవ్వకుండా నఖ్వీ దానిని తనతో పాటు తీసుకుపోవడంపై బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేసింది.వివాదానికి కారణం ఏంటి?

దుబాయ్‌లో జరిగిన ఫైనల్‌లో పాకిస్తాన్‌ను ఓడించి టీమ్ ఇండియా ఆసియా కప్‌ను గెలుచుకుంది. అయితే, బహుమతి ప్రదానోత్సవంలో పీసీబీ ఛీఫ్ మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని స్వీకరించడానికి భారత జట్టు నిరాకరించింది. నఖ్వీ పాకిస్తాన్ అంతర్గత మంత్రి (%×త్వతీఅశీతీ వీఱఅఱర్వతీ%) కూడా కావడంతో, దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన వ్యక్తి నుంచి ట్రోఫీని తీసుకోకూడదని భారత జట్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, భారత జట్టు విన్నపాన్ని ఏసీసీ పట్టించుకోకపోవడంతో, టోర్నమెంట్ విజేతకు ట్రోఫీని అందజేయకుండానే బహుమతి ప్రదానోత్సవం ముగిసింది.

అంతేకాకుండా, మొహ్సిన్ నఖ్వీ విజేతల ట్రోఫీని తనతోపాటు తీసుకెళ్లి తన హోటల్ గదిలో పెట్టుకున్నారని బీసీసీఐ కార్యదర్శి దేవ్జిత్ సైకియా ఆరోపించారు. ట్రోఫీ ఏసీసీ ఆస్తి అని, దానిని వ్యక్తిగతంగా తీసుకువెళ్లడం అత్యంత అసభ్యకరమైన, క్రీడాస్ఫూర్తికి విరుద్ధమైన చర్య అని ఆయన ఖండించారు.బీసీసీఐ చర్యలు..

ఈ మొత్తం సంఘటనపై బీసీసీఐ తీవ్రంగా స్పందించింది. ఏసీసీ సమావేశంలో బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా మొహ్సిన్ నఖ్వీని ఈ విషయంపై గట్టిగా నిలదీశారు. ట్రోఫీని వెంటనే భారత జట్టుకు అప్పగించాలని డిమాండ్ చేశారు. నవంబర్ మొదటి వారంలో దుబాయ్‌లో జరగబోయే ఐసీసీ సమావేశంలో ఏసీసీ ఛైర్మన్ చర్యపై తాము బలమైన, తీవ్రమైన నిరసన నమోదు చేస్తామని బీసీసీఐ కార్యదర్శి సైకియా ప్రకటించారు. భారత జట్టు తమ పట్ల జరిగిన ఈ అవమానాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. ట్రోఫీని నిరాకరించినా, దానిని తీసుకుపోవడం "పిల్ల చేష్ట"గా బీసీసీఐ అభివర్ణించింది. మొత్తానికి, ఆసియా కప్ ఫైనల్ క్రికెట్ ఆట కంటే, దాని తర్వాత జరిగిన రాజకీయ, క్రీడాస్ఫూర్తికి విరుద్ధమైన ఈ ట్రోఫీ వివాదంతోనే ఎక్కువ వార్తల్లో నిలిచింది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..